TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం

విలేఖర్లు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు నియోజకవర్గాలు మండలాల వారీగా "తెలుగుజ్యోతి" జాతీయ దినపత్రిక కు రిపోర్టర్లు కావలెను
ఎటువంటి యాడ్ టార్గెట్లు లేవు,
క్యాలెండర్ టార్గెట్లు లేవు,
9700959506
www.telugujyothinews. com

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 సంచిక:308 ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ పేజీలు:04 తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ శనివారం 28-03-2026 వెల రూ.4.00

## సీఎంలతో ప్రధాని మోదీ కీలక సమావేశం...

### టీమిండియా స్ఫూర్తితో పనిచేయాలని దిశానిర్దేశం

2



- పశ్చిమాసియా సంక్షోభంపై సీఎంలతోప్రధాని మోదీ సమీక్ష
- ఇంధన సరఫరా, నిత్యావసరాలపై రాష్ట్రాల సన్నద్ధతపై చర్చ
- ఎన్నికల కోడ్ కారణంగా పలు రాష్ట్రాల సీఎంలు భేటీకి దూరం
- చంద్రబాబు, రేవంత్ రెడ్డి తదితర సీఎంలు హాజరు

తెలుగు జ్యోతి,డెస్క్

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన భద్రత, నిత్యావసరాల సరఫరా, రాష్ట్రాల సన్నద్ధతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో వర్చువల్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో... చమురు, గ్యాస్




ఏప్రిల్ 25న కొత్త పార్టీ పేరు

## ప్రకటించనున్న కవిత

- కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన కవిత
- ఏప్రిల్ 25న పార్టీ ఆవిర్భావ సభకు ముహూర్తం ఖరారు
- ఈ సభ వేదికగా పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ
- తెలంగాణ ఆడబిడ్డగా పార్టీ పెడుతున్నానని వెల్లడి
- యువత, మహిళలకు తమ పార్టీలో పెద్దపీట వేస్తామని హామీ

2



2

## ముదురుతున్న ఎండలు

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

- ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పెరుగుతున్న ఎండల తీవ్రత
- 40 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- పలు జిల్లాల్లో జల్లులు కూడా కురవొచ్చన్న వాతావరణ శాఖ

తెలుగు జ్యోతి,హైదరాబాద్

ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురవడంలో గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించినా, మళ్లీ రెండు రోజుల నుంచి భానుడు భగభగమంటున్నాడు. పలు ప్రాంతాల్లో ఎండతో పాటు ఉక్కపోత కూడా పోస్తోంది. ఎండల

వైభవంగా సీతారాముల

## కల్యాణోత్సవం



- అంగరంగవైభవంగా జానకీరాముల కల్యాణం
- కుటుంబసభ్యులతో కలిసి కల్యాణంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు
- భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సీఎం

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

తెలుగు జ్యోతి,భద్రాద్రి

భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సీతా సమేత శ్రీరామచంద్రుడి కల్యాణాన్ని మిథిలా మైదానంలో అభిజిత్ లగ్నంలో అట్టహాసంగా నిర్వహించారు. సీతమ్మ తల్లిని శ్రీరాముడు మనువాడే అద్భుత ఘడియల కోసం ఏడాదిగా ఎదురుచూస్తున్న రామభక్తులు ఈ లోకకల్యాణాన్ని కనులారా తిలకించి



## రాజకీయాలకు బ్రేక్..

ఆటల బరిలోకి తెలంగాణ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు

- తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆటల పోటీల నిర్వహణ
- ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రజాప్రతినిధులకు ఇలాంటి పోటీలు ఇదే ప్రథమం
- ప్రతినిధుల మధ్య స్నేహబంధం పెంచి, క్రీడా స్ఫూర్తి నింపడమే లక్ష్యం

2

కఠిన సమయాల్లోనే నాయకత్వ

## పటిమ తెలుస్తుంది

ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు



2

- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం
- సామాన్యుడికి మేలు చేసే నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్‌ను రీపోస్ట్ చేసిన చంద్రబాబు


ఇరాన్‌పై దాడులు

## తీవ్రతరం చేస్తాం

ఇజ్రాయెల్ మంత్రి హెచ్చరిక

- పౌర ప్రాంతాలపై దాడులు వద్దని కోరుతున్నామన్న కాట్జ్
- ఇరాన్ మాత్రం దాడులు ఆపడం లేదని ఆగ్రహం
- అందుకే దాడులు తీవ్రతరం చేస్తామని కాట్జ్ హెచ్చరిక

2





2

## బస్సు యజమాని అరెస్ట్

మార్కాపురం బస్సు ప్రమాదం కేసు...

- బస్సు ప్రమాదంలో 14 మంది మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రస్తుతం డ్రైవర్, యజమానిని విచారిస్తున్న పోలీసులు

## జాబితాలో రేవంత్ రెడ్డి

- గోవాలోని పోండా ఉపఎన్నికల క్యాంపెయినర్ల జాబితాలోనూ ముఖ్యమంత్రి పేరు
- పుదుచ్చేరి ఎన్నికల జాబితాలో తెలంగాణ మంత్రుల పేర్లు
- కేరళ, అసోం, పుదుచ్చేరిలకు 40 మంది చొప్పున స్టార్ క్యాంపెయినర్ల ప్రకటన

2



## దాడుల్లో ఇరాన్‌లో 1,900 మంది మృతి

- సుమారు 20,000 మందికి గాయాలు
- వెల్లడించిన ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ
- ఇరాన్ ప్రతీకార దాడుల్లో ఇజ్రాయెల్‌లో 18 మంది మృతి

2



## తీన్మార్ మల్లన్న కీలక నిర్ణయం..

పాదయాత్ర చేపడుతున్నట్టు ప్రకటన

- జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లన్న పాదయాత్ర
- బీసీలకు రాజకీయ అధికారం దక్కాలనేదే ప్రధాన అజెండా
- పాదయాత్రలో బీసీల సమస్యలను తెలుసుకోనున్న తీన్మార్ మల్లన్న

2



ALL ARE CONTINUE 2 PAGE

# ఏప్రిల్ 25న కొత్త పార్టీ పేరు ప్రకటించనున్న కవిత

మొదటి పేజీ రువాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25వ తేదీన తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలిపారు. తాను సొంతంగా ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు ఇప్పటికే ఆమె పలు సందర్భాల్లో వెల్లడించడం తెలిసిందే. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించనున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ వేదికపై పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించనున్నట్లు ఆమె వివరించారు. నేడు శ్రీరామనవమి పర్వదినం కావడంతో, పార్టీకి సంబంధించిన కీలక అప్ డేట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిత స్పందిస్తూ, "ఇప్పటివరకు మగవాళ్లు పెట్టిన పార్టీలనే చూశారు. ఇప్పుడు ఓ తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు" అని అన్నారు. తమ పార్టీలో యువత, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి ద్వారా ఇప్పటికే ప్రజల్లో ఉన్న కవిత, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి సొంత పార్టీతో అడుగుపెట్టనుండటం ఆసక్తి రేపుతోంది. పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై ఏప్రిల్ 25న పూర్తి స్పష్టత రానుంది.

# రాజకీయాలకు బ్రేక్..

మొదటి పేజీ రువాయి

నిత్యం రాజకీయాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆటల బరిలోకి దిగనున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్2026' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభలో అధికారికంగా ప్రకటించారు. ఈ క్రీడల నిర్వహణ కోసం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఛైర్మన్‌గా, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కో-ఛైర్మన్‌గా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

**రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు**

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడంతో పాటు రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడలతో పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఘనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు మరో 13 మంది సభ్యులను నియమించారు. గురువారం నాడు కమిటీ సభ్యులు సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3:30 గంటలకు ఎల్బీ స్టేడియంలో క్రీడలు ప్రారంభమవుతాయని కమిటీ స్పష్టం చేసింది. అంతకుముందు మంత్రులు, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి.. స్పీకర్‌ను కలిసి స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.

# బస్సు యజమాని అరెస్ట్

మొదటి పేజీ రువాయి

ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాలను కలచివేసింది. 14 మంది ప్రాణాలను బలిగొన్న ఈ విషాద ఘటనపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలడంతో, బస్సు డ్రైవర్ యువరాజుతో పాటు యజమాని హరికృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రైవర్‌ను ప్రధాన నిందితుడిగా చేరుస్తూ సెక్షన్ 304ఏ కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం వీరిద్దరిని పోలీసులు విచారిస్తున్నారు. విచారణ ముగిసిన అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. కోర్టు వీరికి రిమాండ్ విధించే అవకాశం ఉంది. టిప్పర్ లారీని ఢీకొట్టిన ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనం కాగా, చికిత్స పొందుతూ ఒక బాలుడు మరణించాడు.

# తీన్మార్ మల్లన్న కీలక నిర్ణయం..

మొదటి పేజీ రువాయి

తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలకు కేంద్ర బిందువైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కీలక ప్రకటన చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాదయాత్ర చేపడుతున్నట్టు ప్రకటించారు. తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (౧రా) ఈ యాత్రను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కేవలం ఒక నిరసనగా కాకుండా, బీసీలకు, వెనుకబడిన తరగతులకు రాజకీయ అధికారం దక్కాలనే ప్రధాన అజెండాతో ఈ యాత్ర సాగనుంది. గ్రామగ్రామాన పర్యటించి బీసీల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, రాజకీయ సాధికారతకు అవసరమైన మద్దతను కూడగట్టడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగనుంది. జూన్ 2న ప్రారంభం కానున్న ఈ సుదీర్ఘ పాదయాత్రకు సంబంధించి ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఏ జిల్లా నుంచి యాత్ర మొదలవుతుంది, ఏయే దశల్లో ఎన్ని కిలోమీటర్లు సాగుతుంది అనే పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి.

## దాడుల్లో ఇరాన్‌లో

# 1,900 మంది మృతి

మొదటి పేజీ రువాయి

అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లో 1,900 మందికి పైగా మరణించారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత నెల ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇప్పటివరకు అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 20,000 మంది గాయపడ్డారని తెలుస్తోంది. ఇరాన్ చేసిన ప్రతీకార దాడుల్లో ఇజ్రాయెల్‌లో 18 మంది, గల్ఫ్‌లో 20 మంది మృతి చెందారు. 13 మంది అమెరికన్ సైనికులు కూడా మృతి చెందారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 1,100 మందికి పైగా మరణించారని అక్కడి అధికారులు తెలిపారు. ఇరాక్‌లో మరో 80 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దీర్ఘ, మధ్యశ్రేణి క్షిపణులను ప్రయోగించినట్లు ఐఆర్జీసీ తెలిపింది. ఈ దాడుల్లో బహ్రెయిన్‌లోని అమెరికా పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థ నిర్వహణ కేంద్రం ధ్వంసమైనట్లు తెలిపింది.

# సీఎంలతో ప్రధాని మోదీ కీలక సమావేశం...

మొదటి పేజీ రువాయి

సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో సమన్వయంతో పనిచేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ సంఘర్షణ ప్రభావం భారత్ ఇంధన దిగుమతులు, ఎరువుల సరఫరా, ఇతర వాణిజ్య కార్యకలాపాలపై పడే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఈ సమీక్ష చేపట్టారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా చూడటం, సరఫరా గొలుసును పటిష్ఠపరచడం, నల్లబజారు, కృత్రిమ కొరతను నివారించడం వంటి అంశాలపై ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ సహా పలువురు ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలులో ఉన్నందున తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు ఈ భేటీకి హాజరుకాలేదు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో క్యాబినెట్ సెక్రటేరియట్ విడిగా సమావేశమవుతుందని కేంద్రం తెలిపింది.

# భద్రాచలంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

మొదటి పేజీ రువాయి

తరించారు. సీతారాముల కల్యాణ వేడుకను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అర్చకుల వేదమంత్రాలు, భక్తుల హర్షధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో మాంగళ్యధారణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గీత దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.

**రూ.351 కోట్లతో భూమిపూజ**

ఈ కల్యాణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధికి తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు.

ప్రతి ఘట్టం ఆధ్యాత్మిక సాగరమే

జగాలను ఏలిన జగదేకవీరుడికి జగన్మాత సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన కల్యాణ వేడుక కమనీయంగా సాగింది. ఈ వైభవాన్ని కనులారా తిలకించి లోకమంతా పులకించిపోయింది. భద్రాచలం దివ్యక్షేత్రంలో భక్త కోటిని నయనానందకరం చేసింది. ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు సాగిన కల్యాణ క్రతువులో ప్రతీ ఘట్టం ఆధ్యాత్మిక రస సాగరంలో ముంచెత్తింది. ప్రత్యేకంగా అలంకరించిన మిథిలా ప్రాంగణంలో తొలుత తిరు కల్యాణానికి సంకల్పం పలికి, సర్వ విఘ్నాన శాంతికి ఆరాధన చేపట్టారు.

**వేద మంత్రోచ్చారణలు**

కల్యాణానికి ఉపయోగించే సామగ్రిని సంప్రోక్షణ చేసిన తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోకర్తధారణ చేశారు. ఇరు వంశాల గోత్రాలు పఠించి స్వామివారి పాద ప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఈ సమయాన్ని శుభ ముహూర్తమని జగత్ కల్యాణ శుభ సన్నివేశంగా కీర్తిస్తారు. రాముడి దోసిట తలంబ్రాలు నీలపు రాసులవుతుంటే జానకి దోసిట తలంబ్రాలు కెంపులయ్యాయి.

నేడు శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం

తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భద్రాచలం వచ్చిన భక్త జనానికి ఎలాంటి అసౌర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకంగా సెక్టార్లు ఏర్పాట్లు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎండ నుంచి ఉపశమనం కలిగేలా చలువ పందిళ్లు వేశారు. భక్తుల తాకిడి పెరుగుతుండటం, ప్రముఖుల రాక ఎక్కువ ఉండటంతో దాదాపు 2 వేల మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాల్లో చివరి ఘట్టమైన శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం నేడు జరగనుంది.

**గోటి తలంబ్రాల అందజేత**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. కల్యాణం అనంతరం ప్రముఖులకు వేద పండితులు స్వామివారి గోటి తలంబ్రాలు అందజేశారు.

# ముదురుతున్న ఎండలు

మొదటి పేజీ రువాయి

తీవ్రతపై హైదరాబాద్ లోని భారత వాతావరణ కేంద్రం (ఐఎమ్‌డీ) పలు జిల్లాల్లో ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. ప్రధానంగా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అయితే, కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో పాటు తేలిక పాటి వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలియజేశారు.

ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

రెండు, మూడు రోజుల నుంచి భానుడి ప్రతాపంతో రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సాధారణం కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ప్రధానంగా ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, దీంతో ఆయా ప్రాంతాలకు అధికారులు ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో 36 నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనూ

శనివారం నుంచి ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎండలు దంచికొట్టే వీలుందని హెచ్చరించారు. దీంతో వికారాబాద్, నారాయణపేట, మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, ఈ ప్రాంతాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

అప్రమత్తంగా ఉండాలి

ఈ నెల 28 నుంచి రాష్ట్రంలో క్రమంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని దీంతో ఉక్కపోతతో అసౌకర్యమైన వాతావరణం ఏర్పడుతుందని ఐఎమ్‌డీ అధికారులు తెలియజేస్తున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో భూ ఉపరితలం వేడెక్కడంతో గాలి తేలికపడి సుడిగాలులు వీయడం, దట్టమైన మేఘాలు ఏర్పడి ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశముందని చెబుతున్నారు. పిడుగు అనేది మేఘాలు ఒకదానిని ఒకటి ఢీ కొన్నప్పుడు పుట్టే అధిక విద్యుత్ శక్తి అని, ఎత్తైన చెట్లు, విద్యుత్ స్తంభాలు పిడుగును ఆకర్షించే అవకాశముందని వివరించారు. అందుకే ఈ సమయంలో ప్రజలు ఎత్తైన ప్రదేశాల్లో, చెట్ల కింద, కరెంట్ పోల్స్ దగ్గర ఉంటే పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఈ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## కఠిన సమయాల్లోనే నాయకత్వ

# పటిమ తెలుస్తుంది

మొదటి పేజీ రువాయి

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న బలమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను చంద్రబాబు తన సోషల్ మీడియా ఖాతాలో రీపోస్ట్ చేస్తూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "కఠినమైన, సవాలుతో కూడిన సమయాల్లోనే నిజమైన నాయకత్వ పటిమ బయటపడుతుంది. నేను ఎప్పుడూ చెప్పే మాట ఇదే. ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం స్థిరంగా ముందుకు సాగుతోంది. అలాంటి నాయకుడు మనకు ఉండటం దేశ ప్రజల అదృష్టం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అత్యంత బలమైన, ప్రజా కేంద్రకమైన చర్య. ఆంధ్రప్రదేశ్ తరపున మేం ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. అంతర్జాతీయంగా పెరుగుతున్న ధరల ప్రభావం నుంచి సామాన్యుడిని రక్షించడానికి ఈ నిర్ణయం ఎంతగానో సహాయపడుతుంది. నేడు అనేక దేశాలు తమ పౌరులపై ఇంధన ధరల భారాన్ని మోపుతుంటే, భారతదేశం మాత్రం తన ప్రజలకే ప్రథమ స్థానం ఇస్తూ ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రజల పట్ల ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని నిబద్ధతకు ఇదే నిదర్శనం" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# జాబితాలో రేవంత్ రెడ్డి

మొదటి పేజీ రువాయి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ, కేరళ, అసోం, పుదుచ్చేరిలలో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. కేరళ అసెంబ్లీ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. గోవాలోని పోండా ఉప ఎన్నిక క్యాంపెయినర్ల జాబితాలోనూ ఆయన పేరు ప్రకటించారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లను స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చారు. కేరళ, అసోం, పుదుచ్చేరిలకు 40 మంది చొప్పున స్టార్ క్యాంపెయినర్లను ప్రకటించింది. ఇందులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లుభట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌ల పేర్లు ఉన్నాయి. స్టార్ క్యాంపెయినర్లను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నియమించారు.

# ఇరాన్‌పై దాడులు తీవ్రతరం చేస్తాం

మొదటి పేజీ రువాయి

ఇరాన్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ మంత్రి కాట్జ్ తెలిపారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, గల్ఫ్, ఇజ్రాయెల్ దేశాల్లో పౌర ప్రాంతాలపై క్షిపణి దాడులు చేయవద్దని తాను, ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ ఇరాన్‌ను హెచ్చరించినట్లు తెలిపారు. కానీ ఇరాన్ మాత్రం పౌర ప్రాంతాలపై దాడులు ఆపడం లేదని మండిపడ్డారు. పదేపదే హెచ్చరించినప్పటికీ ఇరాన్ దాడులు ఆపడం లేదని, ఈ నేపథ్యంలో ఆ దేశంపై దాడులను తీవ్రతరం చేస్తామని కాట్జ్ హెచ్చరించారు. ఇరాన్‌లోని మరిన్ని ప్రాంతాలు లక్ష్యంగా దాడులు చేస్తామని పేర్కొన్నారు. ఈ యుద్ధ నేరానికి ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని వ్యాఖ్యానించారు.

**క్షిపణి తయారీ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం**

టెహ్రాన్‌లోని బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాల తయారీ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ఈరోజు తెలిపింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలోని క్షిపణి ప్రయోగ, నిల్వ కేంద్రాలపై దాడులు చేసినట్లు వెల్లడించింది. కాగా, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ప్రారంభమై నాలుగు వారాలవుతోంది. ఈ కాలంలో ఇరాన్‌పై 850కి పైగా తోమహక్ క్షిపణులను అమెరికా ప్రయోగించింది.

# శేరిలింగంపల్లి కి చేసిన అభివృద్ధి ఎంత...?

### మూడేళ్లలో అభివృద్ధి పనులు చేయలేని స్వార్థ రాజకీయ నాయకుడు గాంధీ ..

### బిఆర్ఎస్ నేత రవియాదవ్..

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, మార్చి 27 :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ కారు గుర్తు తో గెలిచిన ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి చేసిన అభివృద్ధి ఎన్ని కోట్లు, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ లోకి దూకుతూ మీ సొంత ప్రయోజనాల కోసమే వెళ్తున్నావు కదా. ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని మీడియా సమావేశం ద్వారా అడుగుతున్నానని గ్రేటర్ హైదరాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం మాజీ ఉపాధ్యక్షులు రవి యాదవ్ ధ్వజమెత్తారు. నిన్న అసెంబ్లీలో ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో లింకు రోడ్లు విషయంలో మాట్లాడడం జరిగింది. ఈ రోడ్లు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో సాంక్షన్ చేయడం జరిగింది 90,000 కోట్లు తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కేటీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే గాంధీ ఈరోజు వరకు ఏ ఒక్క అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టలేదని ఒక్క ఇటుక పెట్టి కూడా పనులు ప్రారంభించలేదు అని. చేస్తే మూడు సంవత్సరాల లో ఎన్ని కోట్ల అభివృద్ధి చేశారో చెప్పాలని రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రం, గ్రేటర్ హైదరాబాద్ కేవలం బి.ఆర్.ఎస్ పార్టీతోనే అభివృద్ధి చెందిందని దేశం మొత్తం గర్వించదగ్గ పేరు తెలంగాణ రాష్ట్రంకు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ద్వారా అన్ని రంగాలలో తెలంగాణ వెనుకబడిందని అన్నారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడు చెప్పాలని బి.ఆర్.ఎస్ పార్టీలో ఉన్నానని చెబితే ఇంటికి వెళ్లి నేను కండువా కప్పి ధన్యవాదాలు తెలియజేస్తామని రవి యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు.






### ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్

## ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం..

**తెలుగుజ్యోతి, మియాపూర్ మర్చి 27:** ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు అధ్యక్షత వహించారు.ఈ పవిత్ర వేడుకలో వధువు సీతమ్మ తరఫున అట్టేపల్లి పురుషోత్తం,దయాకర్ వారి కుటుంబ సభ్యులు, వరుడు రామయ్య తరఫున నాగిశెట్టి ప్రసాద్, పిల్లి నాగరాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొని సీతారాముల కళ్యాణం ను శోభాయమానం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ముద్వ సత్యనారాయణ, మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి , పురుషోత్తం యాదవ్ రామకృష్ణ గౌడ్, మహేష్ యాదవ్, గంగాధర్, నాగులు పటేల్, అట్టేపల్లి పురుషోత్తం, సమ్మెట ప్రసాద్ , అట్టేపల్లి శ్రీరాములు , అట్టేపల్లి దయాకర్ , పిల్లి నాగరాజు, డాక్టర్ రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ చౌదరి, బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, మొహమ్మద్ ఖాజా, నాగిశెట్టి వినీత్, తంగెళ్ల సాయి తేజ, అట్టేపల్లి ప్రశాంత్ నాయుడు , చంద్రహాస్ , రాజశేఖర్, గిరి ,వినోద్ ,శ్రీకాంత్, చంద్రికా, కల్పన, ప్రీతి కమిటీ సభ్యులు కాలనీ వాసులు మీడియా మిత్రులు పుట్ట వినయ్, కబీర్. ఎ ఆర్ పి టీం సభ్యులు పాల్గొన్నారు.ఈ వేడుకలో కాలనీ నివాసితులు భక్తిశ్రద్ధలతో పాల్గొని, శ్రీ సీతారాముల వారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి, పాల్గొన్న భక్తులకు అన్నవితరణ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక కమిటీ సభ్యులకు, సహకరించిన అందరికీ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు కృతజ్ఞతలు తెలియజేశారు.



## కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎల్గని శివ ప్రసాద్ గౌడ్ ఘనవిజయం

**తెలుగుజ్యోతి మార్చి 27:** కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో గురువారం (మార్చి 26న) నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎల్గని శివ ప్రసాద్ గౌడ్ జాయింట్ సెక్రటరీగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించి పదవిని కైవసం చేసుకున్నారు.విజయం అనంతరం తోటి న్యాయవాదులు శివ ప్రసాద్ గౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి న్యాయవాదికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను.న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ, నా కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తాను, అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, మిత్రులు మరియు అభిమానులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.



## తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**27 మార్చి తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**
సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డి పట్టణంలో శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రామ్ నగర్ లోని వారి నివాసంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, మరియు ఎస్.కె షఫీ హఫీజ్ మున్సిపల్ వైస్ చైర్మన్, మరియు కౌన్సిలర్లు, సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు, టపాకాయలు బాణసంచా పేల్చారు, సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. కూన వనిత సంతోష్ మున్సిపల్ చైర్మన్ మరియు ఎస్.కె షఫీ ఆఫీస్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సంగారెడ్డి నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అదేవిధంగా జిల్లా మంత్రుల దృష్టికి సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ,ప్రజల సంక్షేమం కోసం వారి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుటకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయుట కోసం ఉన్నతమైన అవకాశాలు రావాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు.



## అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కుటుంబ సమేతంగా హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు







**తెలుగుజ్యోతి న్యూస్,కూకట్పల్లి మార్చి 27:**
కూకట్‌పల్లి రామాలయంలో శ్రీ రామన వమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతి సమేతంగా స్వామివారికి ముత్యాల తలంబ్రాలు మరియు పట్టువస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో వారి కుమారుడు సందీప్ కుమార్తె శ్రీలత , మనవరాలు ఐరా అల్లుడు కోడలుసహా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు.ఈ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చి, స్వామివారి దివ్య కల్యాణాన్ని వీక్షించారు.ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. హారతులు, పూజలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది.

## ఎస్సీల హక్కులను కాలరాసే విధంగా, మన భవిష్యత్తును ప్రమాదంలో పడేసే కుట్రలో భాగమే గత సుప్రీంకోర్టు తీర్పు.

**27 మార్చి తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్**



సుప్రీంకోర్టు క్రిస్టియన్లకు ఎస్సీ హోదా రద్దు చేసిన తీర్పు మీద డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చాలా లోతైన చక్కని అర్థవంతమైన విశ్లేషణ చేశారు. గతంలో ఎస్సీలను ఏ విధంగా వివక్ష చూపించి మనల్ని హింసించారు ఇప్పుడు కూడా అదే విధమైన వైఖరితో కేంద్ర ప్రభుత్వం ఎస్సీలను, దళిత క్రిస్టియన్ల హక్కులను తొలగించడానికి భారీ కుట్ర ,మన యొక్క హక్కులను కాలరాసే విధంగా మన భవిష్యత్తును ప్రమాదంలో పడేసే కుట్రలో భాగమే గత సుప్రీంకోర్టు తీర్పు అని రుజువైంది. అంటే ఎస్సీలు హిందూమతంలో ఉంటే దళితులు అని వివక్ష చూపి హేళన చేస్తారు. ఇతర మతాన్ని క్రిస్టియన్ మతం ను ఆచరిస్తే మీరు ఎస్సీలు కాదని రిజర్వేషన్లను రద్దు చేస్తారు. అంటే దీని అర్థం ఎస్సీలను ఎక్కడున్నా ఏ మతంలో ఉన్న వారిని ప్రమాదంలో పడవేసి వివక్ష చూపించి హింసించాలనే కుట్రపూరిత ఆలోచనలో ఈ అగ్రవర్ణ సమాజం ఉంది. కాబట్టి మనం చైతన్యంతో మన యొక్క హక్కుల కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా , వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు,ప్రతి ఒక్కరూ మన ఉనికి కోసం, మన భవిష్యత్తు తరాల కోసం పోరాటం చేసి మనువాద కుట్లను తిప్పి కొట్టాలని కోరుతున్నామన్నారు.

## ఇన్ముల్ నర్వలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





**తెలుగు జ్యోతి న్యూస్,షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 27**
కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం భక్తి, వైభవంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని స్వామి వారి దివ్య కల్యాణాన్ని దర్శించుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని కటాక్షంతో ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. భక్తులతో కలసి ఉత్సాహంగా పాల్గొనడం అక్కడి వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులు డీలర్ కుమార్, హైమావతి, సాలి, మాజీ ఉప సర్పంచ్ శ్రీరామ్ యాదవ్, సతీష్ గుప్తా, ఇంద్రసేనారెడ్డి, శ్రీను యాదవ్, కుమార్, శ్యాంసుందర్ రెడ్డి, రవి ముదిరాజ్, మల్లేష్ నాయక్, రమేష్ తదితరులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మర్చి 27:**
శ్రీరామ నవమి పర్వదినంను పురస్కరించుకుని, మియాపూర్ లో ని సాయిబాబా దేవస్థానం లో మరియు ,చందానగర్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ లో, మరియు ఫ్రెండ్స్ కాలనీ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినంన ప్రజలు అందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. సీతారాముల వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని, శ్రీ రామ నవమి సందర్భంగా రాములోరి కల్యాణం కనుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అదేవిధంగా శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం.వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము. రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయింది. వశిష్ఠుడు ఇచ్చిన రామనామము ఎంతగొప్పది అంటే ర అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము. మ కారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము. రామ అన్నప్పుడు అగ్ని బీజము అమృత బీజము అనుసంధానము ఎవరు రామ నామమును చదువుతుంటే అనడమువలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి. మ అన్నప్పుడు నోరు మూసుకుని మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. రాముని ఉద్దేశించి అనకపోయినా శ్రీరామ అన్నా రామ అన్న నామమునకు అంత శక్తి ఉన్నది. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము చదవబడుతుందో ఎంతకాలము రామచంద్రమూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుంది. లోకము సుభిక్షముగా ఉంటుంది. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు. అందరికీ రామ భక్తి కలుగుగాక స్వామి మన చేత రామనామము పలికించుగాక రామును యొక్క బలము పెరుగుగాక. అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ రామ నవమి పర్వదిన శు భాకాంక్షలు తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# రామచంద్రస్వామి చల్లగా చూడు మా నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించు

**27 మార్చి తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**
మాదారంలో కన్నుల పండుగగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలకు హాజరైన, సి జి ఆర్ .ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆలయానికి 1, ,01,1 1 6 విరాళం అందజేత రామచంద్రస్వామి చల్లగా చూడు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించు అంటూ సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని మాదారం గ్రామంలో 42 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని ఈ భారీ విగ్రహ ప్రతిష్టాపన వేడుకకు గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా 1, 01,116, రూపాయలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను సోదర భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీరామచంద్రస్వామి కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.




# గుట్టల బేగంపేట లో ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం....




**తెలుగుజ్యోతి, మాదాపూర్ మర్చి 27:**
మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ హనుమన్ దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం ను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి దేవుని ఆశీస్సులు పొందారు. కన్నుల పండుగల జరిగిన స్వామి వారి కల్యాణ కార్యక్రమంలో పలువురు జంటల దంపతులు పాల్గొని కమనీయంగా భక్తి శ్రద్ధల తో నిర్వహించారు. తదంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు డీ ,జానయ్య



**27 మార్చి తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**
సంగారెడ్డి నియోజకవర్గ కొండాపూర్ మండలం, చెర్ల గోపులారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి జానయ్య ఈరోజు తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి టీజీఐ ఐసీ చైర్మన్ ను జన్మదినం సందర్భంగా వారిని కలిసి శు భాకాంక్షలు తెలియజేసి సత్కరించినారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ అట్టడుగు పేద ప్రజలకు సేవ చేస్తూ సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలపై స్పందిస్తూ అధికారులతో మంత్రుల తో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించుటకై నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న మీకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు భగవంతుడు కలగజేయాలని కోరుకుంటున్నాను అన్నారు. రాబోవు రోజుల్లో ఉన్నతమైన అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను అన్నారు.

# మయూరినగర్ లో స్వాస్తిక హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ..




**తెలుగుజ్యోతి, మియాపూర్ మర్చి 27:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం మయూరీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాస్తిక హాస్పిటల్ ను శుక్రవారం పీఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని సూచించారు. నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి ఆసిఫ్, ఫౌండర్, డైరెక్టర్ శృతి కొట్రప్రోలు, వైద్యులు రాజేష్ కుమార్ సొంగ, రెంటాల నవీన్,రవితేజ, శ్రీధర్, స్వప్నిల్, మౌనిక, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న రవి యాదవ్



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మర్చి 27:**
పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకుని, ప్రాంత ప్రజల శ్రేయస్సు, సుఖశాంతి, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ దివ్య కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు.ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ "శ్రీరాముని ఆదర్శాలు మనందరికీ మార్గదర్శకం. సమాజంలో ధర్మం, న్యాయం, ఐక్యత నెలకొనాలని కోరుకుంటున్నాను," అని తెలిపారు.



# చేగుర్ గ్రామంలో రాములవారి కల్యాణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 27**
నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలోని సీతారాముల ఆలయంలో నిర్వహించిన రాములవారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.సీతారాములవారి కల్యాణాన్ని సీతారామాలయం ధర్మకర్త, మాజీ సర్పంచ్ గురురాజరావు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు సీతారాములవారి ఆశీస్సులు తీసుకుని ప్రజల సంక్షేమం కోరుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223